న్యాయ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గిరిజన గురుకుల న్యాయ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికిగాను బీఏ, ఎల్ఎల్బీలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ పూర్తిచేసి టీజీ లాసెట్-2026 అర్హత పొందిన విద్యార్థులు ఒరిజనల్ ధ్రువీకరణపత్రాలతో ఈ నెల 6, 7 తేదీల్లో కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9492517639, 9849878866 నంబర్లలో సంప్రదించాలని కోరారు.